శ్రీరామ దీక్షలు స్వీకరించిన భక్తులు

దండేపల్లి, జనవరి 19: అయోధ్యలో ఈనెల 22న బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన పలువురు శ్రీరామ దీక్షలు స్వీకరించారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలతో శ్రీరామ దీక్ష చేపట్టారు. అనంతరం హనమాన్ మందిరంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. సర్పంచు గడ్డం రాజయ్య, అక్కల పెద్దయ్య, ఎంబడి సురేందర్, గడ్డం అంజన్న, కందుల శంకరయ్య సాంబయ్య, మల్లేష్, నరేష్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేలతోనే సరి..


భీమారం మండల కేంద్రంలోని ఊర చెరువు

- హద్దురాళ్లు ఏర్పాటులో నిర్లక్ష్యం
- సంవత్సరాలుగా కొనసాగుతున్న పనులు
- కబ్జా కోరల్లో భీమారం ఊర చెరువు
- అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు

మంచిర్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలోని ఊర చెరువుకు హద్దు రాళ్ల ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సర్వే నెంబరు 570లో మొత్తం 14.39 ఎకరాల్లో చెరువు విస్తరించి ఉంది. కాలక్రమేణ భూముల ధరలు పెరగడంతో కబ్జాదారుల కన్ను చెరువుపై పడింది. చెరువు నలువైపులా కబ్జాలకు గురి కాగా, ప్రస్తుతం 10 ఎకరాలకు మించి విస్తీర్ణం లేదు. చెరువు కబ్జాల విషయం వెలుగు చూడటంతో జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి సర్వేలకు ఆదేశించారు. సర్వేలు పూర్తయినా హద్దులు ఏర్పాటు చేయడంలో అధికారులు మీన మేషాలు లెక్కించడం విమర్శలకు దారి తీస్తోంది.

సర్వేలు జరిపినా

భీమారం ఊర చెరువు కబ్జాలకు గురవతుందనే సమాచారం మేరకు 2022లో అప్పటి కలెక్టర్ భారతీ హోళికేరి చెరువును సందర్శించారు. సమగ్రంగా సర్వే జరిపి, చెరువుకు బౌండరీలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అయితే రెండు సంవత్సరాలు గడుస్తున్నా చెరువు చుట్టూ హద్దులు ఏర్పాటు చేయకపోగా, కబ్జాలకు గురైన భూముల ను సైతం వెనక్కి తీసుకున్న దాఖలాలు లేవు. ఇది లా ఉండగా పదిహేను రోజుల వ్యవధిలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా మూడు సార్లు సర్వే జరిపారు.

అయినా ఇప్పటి వరకు హద్దుల నిర్మాణానికి పూనుకోలేదు. చెరువు పూర్తి విస్తీర్ణం మేరకు సర్వేలు నిర్వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలతో భూములను సందర్శించిన అధికారులు సర్వేలు నిర్వహించి, చేతులు దులుపుకున్నారన్న అభియోగాలు ఉన్నాయి. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ భీమారం ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టినా అనివార్య కారణాల వల్ల అది కార్యరూపం దాల్చ లేదు. కలెక్టర్ పరిశీలించినా హద్దురాళ్ల ఏర్పాటు చేయకపోవడంతో విధిలేని పరిస్థితిలో గ్రామానికి చెందిన కొందరు హై కోర్టును ఆశ్రయించారు. దీంతో పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపడ తారని భావించగా, అది కేవలం సర్వేలకే పరిమితం కావడం కొసమెరుపు.

భూముల ధరలు పెరగడంతో

భూముల ధరలు యేటా పెరుగుతున్నాయి. మండల కేంద్రంలోగల ఊర చెరువు నివాస గృహాల మధ్యన, జాతీయ రహదారికి సమీపంలో ఉండ టంతో భూముల ధరలకు రెక్కలెచ్చాయి. గతంలో చిరు వ్యాపారులు పలువురు జీవనోపాధి కోసం చెరువు భూములను ఆక్రమించి టేలాలు ఏర్పాటు చేయగా, మరి కొందరు ఏకంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకొన్నారు. కాలక్రమేణ రియల్ ఎస్టేట్ వ్యాపారుల కళ్లు కూడా చెరువుపై పడ్డాయి. దీనికి తోడు అడిగే వారు లేకపోవడంతో ఇష్టా రీతిన కబ్జాలకు గురయ్యాయి. చెరువు భూములు కబ్జాలకు గురవుతున్న విషయం బహి రంగంగా ప్రచారం జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానా లకు దారి తీస్తోంది. చెరువు వల్ల గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడటం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నా దానిని సంరక్షిం చడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలున్నాయి.

ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహిస్తాం..:

ఇరిగేషన్ డీఈ శారద



భీమారం మండల కేంద్రంలోని ఊర చెరువు పూర్తి విస్తీర్ణం కోసం పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహిస్తాం. ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం ద్వారా హద్దురాళ్ల కూడా ఏర్పాటు చేస్తాం. చెరువు పూర్తి విస్తీర్ణంలో ఇప్పటికే కొంత ఆక్రమణకు గురైంది. భూముల కబ్జాకు పాల్పడిన వారి పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తాం. తద్వారా వారికి నోటీసులిచ్చి భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.


చెరువు భూముల్లో సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

అంబేద్కర్ విగ్రహావిష్కరణ


బౌద్దిస్టుల పూజలో పాల్గొన్న ఎంపీ వెంకటేష్‌నేత

జైపూర్, జనవరి 19: నర్వ గ్రామపంచాయతీలో శుక్రవారం ఎంపీ వెంకటేష్ నేత అంబేద్కర్ విగ్రహాన్ని వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అంతకు ముందు బౌద్ధ పూజారులు నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. నర్వ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన యువకులను, ప్రజాప్రతినిధులను ఎంపీ అభినందించారు. జిల్లా నేతకాని సంఘం అధ్యక్షుడు పొట్టాల నాగరాజు, సర్పంచు దూట రాజ్‌కుమార్, ఎంపీపీ గోదారి రమాదేవి, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ రమేష్, నేతకాని సంఘం నాయకులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ రేంజ్ అధికారి

కాసిపేట, జనవరి 19 : వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని గురువాపూర్‌లో ప్రజలకు వన్య ప్రాణుల, అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అటవీ జంతువుల తాగునీటి కోసం చెక్‌డ్యాంలు, కుంటల నిర్మాణం చేపట్టామన్నారు. అటవీ జంతువులు దారి తప్పి గ్రామాల్లోకి వస్తే వాటికి హానీ కలిగించకుండా అధికారులకు సమాచారం అందించాలన్నారు. వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. బీట్ ఆఫీసర్లు సురేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రేపు డప్పు కళాకారుడు సమ్మయ్య సంతాప సభ

నస్పూర్, జనవరి 19: తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారుడు సమ్మయ్య సంతాప సభ 21న నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో జరుగుతుందని స్వరమాధురి కళానిలయం, జిల్లా కళాకారులు వెల్లడించారు. ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాకారులు రేగుంట చంద్రశేఖర్, మామిండ్ల లక్ష్మన్, కొప్పర్తి సురేందర్, గడ్డం రమేష్, రాజలింగులు మాట్లాడారు. సమ్మయ్య తెలంగాణ సాంస్కృతిక సారధి బృందంలో సభ్యుడిగా పని చేస్తున్నాడన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంతాప సభకు ప్రొఫెసర్ ఖాసీం, ధూందాం వ్యవస్థాపక అధ్యక్షుడు అంతడుపుల నాగరాజు, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్‌లు హాజరవుతారని తెలిపారు. రాకం సతీష్, కొప్పర్తి రవీందర్, పోశం, పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్‌లో బాలకార్మికుల గుర్తింపు

ఏసీసీ, జనవరి 19: మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో ఆపరేషన్ స్మైల్‌ను శుక్రవారం అధికారులు నిర్వహించారు. ఫ్లాట్‌ఫారంపై తిరుగుతున్న బాలుడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగో తరగతి చదువుతున్న బాలుడు స్కూలుకు వెళ్లడం ఇష్టం లేక రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్నాడని తెలుసుకున్నారు. బాలుని తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. జీఆర్‌పీ ఎస్‌ఐ సుధాకర్,కానిస్టేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

భీమారం: ఆరేపల్లి, భీమారం గ్రామాల్లో హోటళ్లు, మెకానిక్ షాపులను తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ఇద్దరు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎఎస్‌ఐ శకుంతల మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. చైల్డ్ లైన్ ఆఫీసర్ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ జగన్, గోవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి


పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న సిబ్బంది

మందమర్రిరూరల్, జనవరి 19: మండలంలోని ఆదర్శ పాఠశాలలో నవోదయ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 10.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. 143 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. కాగజ్‌నగర్ నుంచి వచ్చిన ఉమేష్‌కుమార్ పాల్ ఏర్పాట్లను పర్యవేక్షించారని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ కృషి


సమావేశంలో మాట్లాడుతున్న పర్వతి సత్యనారాయణ

దండేపల్లి, జనవరి 19: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ కృషి చేస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. పర్వతి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సంఘం క్యాలెండర్లను అవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5వ తేదీలోపు వేతనం చెల్లించిందన్నారు. 13 జిల్లాల్లో బదిలీలు బ్లాక్ చేసినందున నిలిచిపోయిన స్పౌజ్ బదిలీలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సీపీఎస్ రద్దు, డీఎస్సీ 2003 వారికి పాతపెన్షన్ విధానం వర్తింపుపై నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. వేణుగోపాల్, సూరినేని గంగాధర్, కొత్త సురేష్, సంగర్స్ రాజేశ్వర్‌రావు, ఇప్ప రవి, పానుగంటి లక్ష్మణ్, పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పీఆర్‌టీయూ తెలంగాణ క్యాలెండర్లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి చేతుల మీదుగా సంఘం నాయకులు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడు బొలిశెట్టి బుచ్చన్న, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి హరిత, సీఆర్‌పీ సంపత్, నాయకులు భారతి తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడాలి


జన్నారం సమావేశంలో పాల్గొనన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, కాసిపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

జన్నారం, జనవరి 19: అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు జవాబు దారీగా ఉండాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో చేపట్టే అభివృద్ధి పనులను తనకు తెలియకుండా ప్రారంభించ వద్దని, అన్ని శాఖలకు చెందిన అధికారులు ఇప్పటి వరకు చేసిన, ఇక ముందు చేయాల్సిన పనుల నివేదికలను అందజేయాలని ఆదేశించారు. రేండ్ల గూడ సర్పంచు నెమలికొండ ఆశారాజ్ మాట్లాడుతూ కవ్వాల టైగర్ జోన్ విషయమై ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండానే ఏర్పాటు చేశాయని, మండలానికి భారీ వాహనాలు రాకుండా అటవీ శాఖ అధికారులు నిబంధనలు విధించడం వల్ల ఇక్కడి వ్యాపారులే కాకుండా ప్రజలు నష్టపోతున్నారన్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో పులులే లేవని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సన్మానించారు. జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీడీవో అరుణారాణి, అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రొడ్డ లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. తాటిగూడెం సర్పంచు ముత్యాల స్వరూప మాట్లాడుతూ ఐకేపీ గ్రూపు సభ్యులకు రుణాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సోమగూడెం(కే) సర్పంచు సాపాట్ శంకర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఏపీవో నవీన్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో వివరాలు సేకరిస్తానని తెలిపారు. ఎంపీపీ లక్ష్మీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. వైస్ ఎం పీపీ విక్రమ్‌రావు, జెడ్పీటీసీ చంద్రయ్య, ఎంపీడీవో ఆలీం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యాగానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏసీసీ, జనవరి 19: అయోధ్యలో భవ్య రామ మందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుదర్శన నారసింహ సహిత విశ్వశాంతి రామాయణ మహాయాగానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, ఫ్లోర్‌లీడర్ రావుల ఉప్పలయ్యలు మాట్లాడుతూ 30 మంది పురోహితుల పర్యవేక్షణలో మూడు రోజులు యజ్ఞ యాగాలు, రామాయణ పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20న ఉదయం 9 గంటలకు విశ్వనాథ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభించి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానానికి చేరుకుంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు విష్ణు సహస్ర, లలిత పారాయణం, 21న ఉదయం 9 గంటలకు శాంతిపీఠం స్థాపిత దేవత పూజ, నిత్య పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు దీపోత్సవం, సామూహిక భజన, 22న ఉదయం 9 గంటలకు సుదర్శన నారసింహ యాగం, మహాపూర్ణాహుతి, తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. పెంట రజిత, నల్ల శంకర్, అర్కల హేమలత, వేములపల్లి సంజీవ్ పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 19: ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తద్వారా సురక్షిత ప్రయాణం చేసి గమ్యస్థానానికి చేరుకోవచ్చని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రత బ్యానర్లు, గోడ ప్రతులు, కరపత్రాలను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించి ప్రయాణం చేయాలన్నారు. ఆటోలు, జీపులు ఇతర ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. కాపలా లేని రైల్వే క్రాసింగ్‌ల వద్ద, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హాజీపూర్: వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వేంపల్లిలోని ఆర్టీవో కార్యాలయం ఆవరణలో వాహనాలకు రోడ్డు భద్రత నియమాల స్టిక్కర్లను అంటించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు.

నిర్ణీత గడువులోగా సీఎంఆర్ పూర్తిచేయాలి

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లాలో రైసుమిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2022-23కు సంబంధించిన సీఎంఆర్ లక్ష్యాలను ఈ నెల 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిల్లులకు చేరుకుని మర పట్టించిన ధాన్యాన్ని సీఎంఆర్ డెలివరీస్ కింద భారత ఆహార సంస్థకు ఇవ్వాల్సిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. ప్రతీ మిల్లుకు కేటయించాలని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రైసుమిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోర్విచెల్మలో రాముడి విగ్రహం లభ్యం



దండేపల్లి, జనవరి 19: కోర్విచెల్మ గ్రామ శివారులో శుక్రవారం వ్యవసాయ భూమిలో పురాతన రాముడి విగ్రహం లభ్యమైంది. గ్రామానికి చెందిన చింతం లచ్చన్న అనే రైతు వ్యవసాయ భూమిలో ఎక్స్‌కావేటర్‌తో బావిని తవ్విస్తుండగా పెద్ద బండరాయి కనిపించింది. దానిని బయటకు తీయగా శ్రీరాముడి పురాతన విగ్రహం లభించింది. విషయం తెలిసిన గ్రామస్థులు విగ్రహాన్ని చూడటా నికి తరలివచ్చారు. విగ్రహానికి క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 19: నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యుత్ లైన్‌లో నష్టాలు కలుగకుండా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా దృష్టి సారించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలన్నారు. వంద శాతం విద్యుత్ బిల్లులను వసూలు చేయాలని, ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మోహన్‌రెడ్డి, సంధ్యారాణి, తిరుపతిరెడ్డి, శేషారావు, డీఈలు, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కొత్తూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం ?

నెన్నెల, జనవరి 19: మండలంలోని కొత్తూరు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలిసింది. అటవీ ప్రాంతంలోని వాగులో శుక్రవారం పెద్దపులి అడుగులను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఆ అడగు జాడలు పాతవిగా ఉండటంతో మూడు రోజుల కిందట ఈ ప్రాంతంలో పులి సంచరించినట్లు భావిస్తున్నారు. పెద్దపులి సంరక్షణ దృష్ట్యా అటవీ అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. ఇటీవల కాగజ్‌నగర్ అడవుల్లో ఓ పెద్దపులి కనిపించకుండా పోవడంతో దాని కోసం వారం రోజులుగా అటవీ సిబ్బంది గాలిస్తున్నారు. అక్కడి నుంచి పులి ఇటు వైపు వచ్చి ఉంటుందని, పులి కదలికలను గుర్తించేందుకు అడవిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

22న పాఠశాలలకు సెలవు ప్రకటించాలి

ఏసీసీ, జనవరి 19: అయోధ్య రామ మందిరంలో నిర్వహించనున్న బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. శనివారం డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందించిన అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయింపు శ్రీనివాసరావు, బగ్గని రవికుమార్‌లు మాట్లాడుతూ దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన రామ మందిర ప్రారంభాన్ని తిలకించడం, ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు పాల్గొనేందుకు వీలుగా పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని కోరారు.

రైల్వే గేటు మూసివేత

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 19: ఆసిఫాబాద్-రేపల్లెవాడ రైల్వే పరిధిలో 71 లెవెల్ క్రాసింగ్ గేటును శనివారం నుంచి రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైల్వే లైన్ మరమ్మతు కారణంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్ వరకు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

బెల్లంపల్లిలో పలు రైళ్ల హాల్టింగ్

బెల్లంపల్లి, జనవరి 19 : బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో ఐదు రైళ్లు కొత్తగా హాల్టింగ్ కానున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరుపతి (12708), హైద్రాబాద్ దక్కన్ నుంచి హజరత్ నిజాముద్దీన్ (12721), సికింద్రాబాద్ జంక్షన్ నుంచి రాయ్‌పూర్ వరకు (12771), సికింద్రాబాద్ నుంచి గోరఖ్‌పూర్ (12590), ఎర్నాకులం నుంచి పాటా (22669) రైళ్లను బెల్లంపల్లిలో ఆపేందుకు నిర్ణయించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

23న మండల సర్వసభ్య సమావేశం

భీమిని, జనవరి 19: భీమిని మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 23న ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జవహర్‌లాల్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జైపూర్, జనవరి 19: మండలంలోని ఇందారం, జైపూర్, కుందారం, పౌనూరు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 265 గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

20, 21న ప్రత్యేక ఓటరు శిబిరాలు

హాజీపూర్, జనవరి 19: ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కోసం ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు శిబిరాలను నిర్వహిస్తామని తహసీల్దార్ సతీష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మందమర్రిటౌన్, జనవరి 19 : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, వారిపై కేసు నమోదు చేయాలని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎస్‌ఐ చంద్రకుమార్‌కు ఫిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా ఎమ్మెల్యేపై అసత్యపు ప్రచారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసాక్, అర్జున్‌కుమార్, జావేద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

24లోగా దరఖాస్తులు చేసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 19: కార్మిక శాఖ పరిధిలో నిర్వహించే ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదైన అసంఘటిత రంగ కార్మికులు నష్టపరిహారం పొందేందుకు ఈ నెల 24 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ వినీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టల్‌లో నమోదై మరణించిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, అంగవైకల్యం కలిగితే రూ.2 లక్షలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయలు అందిస్తారన్నారు.అర్హులు కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నైతిక విలువలు పెంపొందించుకోవాలి

కోటపల్లి, జనవరి 19 : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందించుకుని సమాజ సేవకు కృషి చేయాలని ఎంఈవో తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం బావనపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేదల సహాయార్థం సేకరించిన పాత దుస్తులు, వస్తువులతో ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న ఏర్పాటు చేసిన మానవతా కేంద్రాన్ని ఎంఈవో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తోటి వారికి సహాయ పడడం చిన్ననాటి నుంచే అలవాటు చేసుకోవాలలన్నారు. బోధనతో పాటు సమాజ సేవ చేస్తున్న హెచ్‌ఎం బుచ్చన్నను అభినందించారు. మండల నోడల్ అధికారి సీహెచ్ మొగిలి, సీఆర్‌పీ సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో పెరుగుతున్న దొంగతనాలు

- కట్టడి చేయని పోలీసులు- ఆందోళన చెందుతున్న ప్రజలు



హుండీని పరిశీలిస్తున్న ఏఎస్ఐ (ఫైల్)

జైపూర్, జనవరి 19: మండలంలో దొంగతనాలు పెరిగి పోతున్నాయి. దొంగలు రోజురోజుకు రెచ్చిపో తున్నారు. సోమవారం రాత్రి కాన్కూర్ గ్రామానికి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ పగులగొట్టి రూ.5వేల నగదు ఎత్తుకెళ్లినట్లు ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని వేముల సాయిచరణ్, గ్యాస్‌గోదాం సమీపంలో ఉన్న వేముల మల్లేశంకు చెందిన బోరు మోటార్లను ఎత్తుకెళ్లారు. మండల కేంద్రంలో నిత్యం బ్లూకోట్స్ పోలీసులు తిరుగుతున్నప్పటికీ దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. ఎస్‌టీపీపీలో ఇనుప సామగ్రిని దొంగలు చోరీచేసేందుకు ప్రయత్నించారు. మండలకేంద్రంలో సీసీకెమెరాలు పని చేయకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని వర్తకసంఘంసభ్యులు పేర్కొంటున్నారు.

అన్నదానం

చెన్నూరు, జనవరి 19 : చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ దివంగత సత్య నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుడు మైదం రవి శుక్రవారం పాత బస్టాం డ్‌లోని సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

పాఠశాలల్లో ఎన్నికల సందడి

-నేడు నోటిఫికేషన్ విడుదల -29న ఎస్ఎంసీల ఎంపిక

కోటపల్లి, జనవరి 19: ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల సందడికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ)ల ఎంపికకు సంబంధించి శనివారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నెల 29న రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించాలని జారీ చేసింది. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం 1 నుంచి 8వ తరగతి వరకు ఎస్ఎంసీలను నియమించాల్సి ఉంటుంది. నాలుగేండ్ల క్రితం 2019 నవంబర్‌లో ఎన్నికలు జరగగా వీటి కాలపరిమితి తీరినప్పటికీ అవే కమిటీలను రెండు పర్యాయాలు పొడిగిస్తూ వచ్చారు. దీంతో పాఠశాలల్లో పాఠశాల విద్య ముగించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీల్లో కొనసాగుతున్నారు. దీనిపై పునరాలోచించిన ప్రస్తుత ప్రభుత్వం ఎస్ఎంసీల ఎంపికకు కసరత్తు చేసింది.

ఎస్ఎంసీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ శనివారం వెలువడనుంది. మధ్యాహ్నం 2 గంటలకు అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. 22వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది జాబితాను 24వ తేదీన విడుదల చేస్తారు. 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు జరుగుతాయి. 1 నుంచి 8వ తరగతుల్లో విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులుగా ఎన్నుకున్న తర్వాత అదే రోజు సభ్యులు తమలోని ఇద్దరు సభ్యులను ఎస్ఎంసీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు.

- జిల్లాలో 510 ప్రాథమిక పాఠశాలలు, 96 ప్రాథమికోన్నత పాఠశాలలు, 108 ఉన్నత పాఠశాలలు, 18 కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు, 5 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు గురుకులాలు,



ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలన్నింటిలోను ఎస్ఎంసీల ఎన్నిక జరగనుంది.

ఏసీసీ: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో పాఠశాలల నిర్వహణ కమిటీల ఎన్నికలను ఈ నెల 29న నిర్వహించనున్నట్లు డీఈవో యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- ఎన్నిక విధానం ఇలా

1నుంచి 8 తరగతుల్లో ప్రతీ తరగతి నుంచి ముగ్గురు సభ్యులను తల్లిదండ్రులు ఎన్నుకుంటారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉండాలి. ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 15 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 21 మంది సభ్యులుగా ఉంటారు. ఎన్నికైన సభ్యులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. అవసరం అయితే ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ కమిటీ 2 ఏండ్ల కాల పరిమితితో పనిచేస్తుంది.

రెయిలింగ్ తొలగించిన ఇద్దరిపై కేసు

రామకృష్ణాపూర్, జనవరి 19 : అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న రెయిలింగ్ తొలగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మామిడిగట్టు గ్రామస్తులైన దుర్గం లక్ష్మణ్, దుర్గం రవికుమార్‌లు స్థానికులైన గజ్జి రఘు, అంజి, జనగాం రక్సెస్, దుర్గం ప్రదీప్‌లతో గురువారం రాత్రి గొడవ పడ్డారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న రెయిలింగ్‌ను తొలగించి వారిపై దాడికి యత్నించారు. సర్పంచ్ ఫిర్యాదు మేరకు దుర్గం లక్ష్మణ్, దుర్గం రవికుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలి

భీమారం, జనవరి 19 : భీమారం ఊర చెరువులో చికెన్, మటన్ షాపులకు చెందిన వారు ,చుట్టు పక్కల ప్రాంతాల వారు వ్యర్థాలను పడేయడంతో దుర్గంధం వెదజల్లుతుందని, దీన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. చెరువులో వ్యర్థాలు పడయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు బానేష్, అజయ్,రవితేజ, లింగస్వామి పాల్గొన్నారు.

దొంగతనంపై విచారణ చేపట్టిన పోలీసులు

మందమర్రిటౌన్, జనవరి 19: మందమర్రి ఏరియాలో కేకే 5గనిపై రెండు రోజుల క్రితం 70 మీటర్ల ఎస్‌డీఎల్ కాపర్ కేబుల్ దొంగతనంపై శుక్రవారం పోలీసులు విచారణ చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న వారి వివరాలను సేకరించారు. ప్రైవేటు ఎస్అండ్‌పీసీ సిబ్బందితో పాటు ఫిర్యాదు చేసిన జూనియర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గని చుట్టూ విద్యుత్ దీపాలు అమర్చాలని సూచించారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

మధ్యాహ్న భోజనానికి వంట సామగ్రి అందజేత



విరాళం అందించిన దంపతులను సన్మానిస్తున్న నాయకులు

దండేపల్లి, జనవరి 19 : పాత మామిడిపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాయిరెడ్డి రామ్‌రెడ్డి దంపతులు మధ్యాహ్న భోజన పథకం సంబంధించిన లక్ష రూపాయల విలువైన వంట సామగ్రిని విరాళంగా ఇచ్చారు. వారిని మాజీ సర్పంచు నూర తిరుపతి ఆధ్వర్యంలో సన్మానించారు. హైదరాబాద్‌లో నివాసం ఉండే రామ్‌రెడ్డి దంపతులు శుక్రవారం మామిడిపల్లికి వచ్చారు. గ్రామస్థులు, నాయకులు వారి ఇంటికి వెళ్లి సన్మానించారు. పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ కోమటిపల్లి యుగేందర్, నాయకులు మల్లేష్ వెంకటపతి చంద్రశేఖర్, మధ్యాహ్నభోజన నిర్వహకులు మరియమ్మ, పుష్పలత, మధునమ్మ,అంజమ్మ, వనిత, రజిని పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



హాజీపూర్, జనవరి 19 : గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్‌జమీల్ భాష ఆధ్వర్యంలో మంచిర్యాలలోని ఆనంద నిలయం వృద్ధాశ్రమం, అమృతహస్తం వెల్ఫేర్ సొసైటీల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు, పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అసిస్టెంట్ కమాండెంట్ శరత్‌కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, బెటాలియన్ ఆర్ఐలు శ్రీనివాస్, భాస్కర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

లక్షెట్టిపేట రూరల్, జనవరి 19 : గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూపొందించే జీపీడీపీ ప్రణాళికను పకడ్బందీగా రూపొందిచాలని అదనపు కలెక్టర్ బి.రాహుల్ అధికారులను ఆదేశించారు. జెండావెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గ్రామ సభను నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచినీటి సరఫరా, పారిశుధ్యం, పాఠశాలల్లో మౌలిక వసతులకు బడ్జెట్ కేటాయించి పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. డీఎల్‌పీవో ప్రభాకర్‌రావు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి ఎంపీవో వరప్రసాద్, ఈజీఎస్ ఏపీవో వెంకటరమణ, సర్పంచ్ వెల్లెపు సునీతసుధాకర్, కార్యదర్శి పూదరి నరేందర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీపై సమీక్ష సమావేశం

వేమనపల్లి, జనవరి 19 : వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ఎంపీడీవో లక్ష్మయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులను కల్పించాలని, కొత్త పనుల ఎంపిక పూర్తి చేయాలలన్నారు. వచ్చే హరితహారం కోసం నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ, ఉపాధి రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏపీవో సత్యప్రసాద్, ఈసీ మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షల్లో అవకతవకలు జరగకుండా చూడాలి

దండేపల్లి, జనవరి 19: రానున్న బోర్డ్ ఎగ్జామ్స్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్‌ప్రసాద్ కోరారు. శుక్రవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్(సీఈటి) నోటిఫికేషన్ రాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

దండేపల్లి, జనవరి 19 : వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు గాయత్రి, శ్రీనివాస్, ఆర్ రవి, కృష్ణలను శుక్రవారం పాఠశాలలో సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియడారు. సర్పంచు బిల్లకూరి శంకరయ్య, ఉప సర్పంచు కాంద్రాపు లక్ష్మణ్, ఎంపీటీసీ చుంచు మల్లవ్వలక్ష్మయ్య, హెచ్ఎం విజయలక్ష్మి, ఎస్ఎంసి ఛైర్మన్ విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 19 : రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఈవో యాదయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని, విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రతీ పాఠశాలలో సిలబస్‌పై విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను గుర్తించాలని, మండల విద్యాధికారులు, సమన్వయకర్తలు, పరీక్షల విభాగం, జిల్లా విద్యాధికారి అందరు సమన్వయంగా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహిస్తామని, పూర్తిస్థాయి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. పరీక్షల విభాగం సమన్వయ అధికారి దామోదర్‌రావు, డీసీఈబీ కార్యదర్శి భీంరావు, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి, యశోదర, సత్యనారాయణమూర్తి, ఎంఈవోలు పోచయ్య,ప్రభాకర్, మహేశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాధాకృష్ణమూర్తి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా పెర్సాపెన్ పూజలు

దండేపల్లి, జనవరి 19: మోకాసిగూడ పెర్సాపెన్ (జల్లిదేవర) దేవాలయంలో శుక్రవారం కోవ వంశీయులు గిరిజన సంప్రదాయంతో డప్పుచప్పుళ్లతో ప్రత్యేక పూజలు చేశారు. యేటా పుష్యమాసంలో జల్లి దేవుడికి గ్రామ ప్రదర్శన నిర్వహించి తర్వాత జల్లి దేవర పటేల్ ఇంటి దగ్గర పూజలు చేశారు. మరణించిన (తూంక్)పెద్దలను తలంచుకుంటు పూజలు చేశారు. మరుసటి రోజు ఉదయం గుడిరేవు గోదావరి వద్ద జల్లి దేవరదేవుడితో శుద్ధి చేశారు. అనంతరం కోవ వంశీయులు గాంధారిఖిల్లా తరలివెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ గిరిజన గ్రామాలకు చెందిన కోవ వంశీయులు పాల్గొన్నారు. కోవ బాపు, భగవంత్‌రావు, యాదోరావు, తిరుపతి, మల్కు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన రిలే నిరహార దీక్ష

నస్పూర్, జనవరి 19: నస్పూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష శుక్రవారంకు రెండో రోజుకు చేరింది. మూడు సంవత్సరాల ఈపీఎఫ్ డబ్బును కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, కొత్తగా చేరిన కార్మికుల పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో చేర్చాలని, ప్రతీ నెల ఒకటవ తేదిన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలనే డిమాండ్లతో కార్మికులు ఆందోళనకు దిగారు. దీక్షలో కలగూర రాజం, పొతుగంటి హన్మంతు, చెన్న లింగయ్య, గొడిసెల జ్యోతి, కలగూర రజిత లు కూర్చున్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

జైపూర్, జనవరి 19 : ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం పొలాస, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిట్టపల్లిలో శుక్రవారం విశ్వవిద్యాలయం ప్రతినిధి ముత్యం తిరుపతి, ఏఈవో కొమురయ్య భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రతీ మూడు పంటలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని, విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. దీంతో పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం పెరగడమే కాకుండా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఎంపీపీ గోదారి రమాదేవి, సర్పంచు కుంటాల సౌజన్యం, ఉపసర్పంచు మధునయ్య, రైతులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ

మందమర్రిరూరల్, జనవరి 19 : ఎంఆర్‌పీఎస్ మండల కమిటీని శుక్రవారం జిల్లా ఇన్‌చార్జీ గుండ థామస్, జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, మండల ఇన్‌చార్జీ జీడి సారంగం, పట్టణ కన్వీనర్ చిలుముల రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రాజర్ల సరేష్, మండల అధ్యక్షుడిగా ఆసంపల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా మెరుగు ప్రభాకర్, కార్యదర్శిగా ఆసంపల్లి అఖిల్, కోశాధికారిగా బైదల మారుతిలను ఎన్నుకున్నారు. నాయకులు పెరిక నర్సయ్య, జిలకర శంకర్, అనిల్, రాజ్‌కుమార్, కుమార్, రాములు,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



ఎంపిక విద్యార్థినితో పీఈటీ, హెచ్ఎం

నెన్నెల, జనవరి 19 : మైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని గంట వైష్ణవి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. సాంబమూర్తి, ప్రధానోపాధ్యాయులు, చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. ఈ నెల 16న జనగామ జిల్లా ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీలో వైష్ణవి ప్రతిభ కనబరిచింది. ఈ నెల 28 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుంది. ఎస్ఎంసీ ఛైర్మన్ తాడూరి భాస్కర్, గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పారిశుధ్య పనులు నిర్వహించాలి

జైపూర్, జనవరి 19 : గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని ఎంపీవో అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఎల్కంటి గ్రామంలో పర్యటించారు. వార్డులు, రోడ్లను, మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలన్నారు. నర్సరీల్లో బ్యాగుల ఫిల్లింగ్‌లు పూర్తి చేసి సీడ్ డిబ్లింగ్ చేయాలన్నారు. సర్పంచు రాజేశ్వరి, ఉపసర్పంచు మదుకర్‌రెడ్డి, కార్యదర్శి స్నిగ్ధ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ చెక్‌పోస్టు తనిఖీ



చెక్‌పోస్టును తనిఖీచేస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

సిర్పూర్(టి), జనవరి 19: మండల సరిహద్దులోని మహారాష్ట్ర రహదారిపై ఏర్పాటుచేసిన కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ చెక్‌పోస్టును శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ శ్రీని వాస్, మార్కెటింగ్‌శాఖ జిల్లా అధికారి గజానంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెక్ పోస్టులో పలు అక్రమాలు జరుగుతున్నాయని, రికార్డులు సరిగ్గా నమోదు చేయడం లేదని అందిన ఫిర్యాదు మేరకు చెక్ పోస్టును తనిఖీ చేసినట్లు తెలిపారు. చెక్ పోస్టు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను అదనపు కలెక్టర్‌కు సమర్పిస్తా మన్నారు. అలాగే ఇక్కడ కేవలం మార్కెటింగ్ శాఖ సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించాలన్నారు. అనంతరం సిర్పూర్(టి), కౌటాలలోని జిన్నింగ్ మిల్లులను పరిశీలించారు. పత్తిని విక్రయించే రైతులు తమవెంట ఆధార్‌కార్డు, పట్టాపాసు పుస్తకాలు తీసుకురావాలన్నారు.

దహెగాంకు ఆర్టీసీ బస్సు ప్రారంభం



దహెగాంకు చేరుకున్న ఆర్టీసీ బస్సు

దహెగాం, జనవరి 19: దహెగాం మండలానికి ఆసిఫాబాద్ డిపోనుంచి ఆర్టీసీబస్సును శుక్రవారం ప్రారంభించారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇట్యాల గ్రామస్థులు, మహిళలు పూలమాలలువేసి బస్సుకు ఘనస్వాగతం పలికారు. ఎట్టకేలకు ఆర్టీసీ బస్సు ప్రారంభం కావడంతో మండలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ సరుకులు సకాలంలో అందించాలి

భీమిని, జనవరి 19: రేషన్‌షాపుల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని తహసీల్దార్ బికర్ణ దాస్ అన్నారు. వడాల, కేస్లాపూర్, వీగాం, వెంకటాపూర్, రాంపూర్ గ్రామాల్లోని రేషన్ దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. ఆర్ఐ వెంకటేష్ ఉన్నారు.

చెప్రాలలో భక్తుల సందడి

● పాదపూజ, పల్లకిసేవలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

బెజ్జూరు, జనవరి 19: మహారాష్ట్రలోని చెప్రాల ఆధ్యాత్మిక కేంద్రంలో పాదయాత్ర భక్తులతో శుక్రవారం సందడి నెలకొంది. బెజ్జూరు, కౌటాల, చింతలమానేపల్లి, పెంచికలపేట, కాగజ్‌నగర్, మంచిర్యాల ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చెప్రాల హనుమాన్ ప్రశాంతధాంకు వచ్చారు. బెజ్జూరు మండలంలోని ఎల్కపల్లి అభయాంజనేయ ఆలయం నుంచి వెళ్లిన భక్తులు రాత్రి అక్కడే బస చేశారు. ఉదయం బాజాభజంత్రీలతో భక్తులు పక్కనేఉన్న ప్రాణహితనది నుంచి గంగా జలాలను తీసుకు వచ్చి ఆలయంలోని దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. అనంతరం దత్తావతార్ కార్తీక్ స్వామి విగ్రహానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పాదపూజ నిర్వహించారు. అనంతరం కార్తీక్‌స్వామివిగ్రహంతో పల్లకిసేవ నిర్వహించారు. పల్లకిసేవలో ఎమ్మెల్యేపాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కార్తీక్‌స్వామి సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పాదయాత్రగా వచ్చిన భక్తులకు కాగజ్‌నగర్ షణ్ముఖ ఆసుపత్రి, బెజ్జూరు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యే, బీజేపీజిల్లా అధ్యక్షుడిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ పాల్వాయి సుధాకర్, మాజీఎంపీపీ శంకర్, శ్రీవర్ధన్, మహేష్, కనకయ్య,బాలకృష్ణ,శ్రీశైలం, సత్యనారాయణ, మల్లయ్య, శ్రావణ్, సంతోష్ పాల్గొన్నారు.



కార్తీక్‌స్వామి పల్లకిసేవలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన అనంతరం మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చింతలమానేపల్లి, జనవరి 19: మండలానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వాటర్స్‌లో మంత్రి దనసరి సీతక్క ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా తమవంతు కృషి చేస్తామన్నారు. సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరినవారిలో సింగిల్‌విండో డైరెక్టర్ రాపెల్లి రామయ్య, కర్జెల్లి మాజీ ఉపసర్పంచ్ రౌతు శంకరయ్య, నాయకులు రాజన్న, బిబ్బెర నరసింహులు, పూన్నాజీ, శంకర్, వాగయ్య, గూడెం గ్రామానికి చెందిన కేర్కర్ విలాస్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. వారివెంటపార్టీ మండలనాయకులు లోడెల్లి ప్రవీణ్, జున్గరి శేఖర్, వెంకన్నతదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలు, ఆయాల ధర్నా



ఐసీడీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆయాలు

కాగజ్‌నగర్, డిసెంబరు 19: కాగజ్‌నగర్ గాంధీనగర్‌కు చెందిన ఆయా రాజేశ్వరీ అకాల మరణం చెందటంతో దహనఖర్చులకు డబ్బులు చెల్లించాలని శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు, ఆయాలు ధర్నా చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి త్రివేణి, ప్రాజెక్టు కార్యదర్శి అరుణ మాట్లాడుతూ విధినిర్వహణలో మృతిచెందిన అంగన్‌వాడీలకు, ఆయాలకు తక్షణ ఆర్థికసాయం కింద రూ.10వేలు అందజేయాలన్న జీవో ఉన్నప్పటికీ ఇక్కడ అమలు చేయటం లేదన్నారు. తక్షణమే రూ.10వేలు అందజేయాలని డిమాండు చేశారు. దాదాపు రెండుగంటల తర్వాత అధికారులు స్పందించి రూ.10వేలనుఅందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లానాయకులు ముంజం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షురాలు మాచర్ల వినోద, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కాగజ్‌నగర్, డిసెంబరు 19: నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. శనివారం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను పంపించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 4458విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు వివరించారు. ఉదయం 10గంటల కల్లా హాల్‌టికెట్‌తో సంబంధిత పరీక్ష కేంద్రాలకు రావాలని, ఉదయం 11.30నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉమ్మడిజిల్లాలో 22కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. హాల్ టికెట్ లేని వారిని అనుమతించమన్నారు.



హాల్‌టికెట్ నంబర్లను వేస్తున్న సిబ్బంది

పులుల సంరక్షణ అందరి బాధ్యత



పంట చేనులో అటవీ అధికారులు

వాంకిడి, జనవరి 19: పులులను సంరక్షించడం అందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో అప్పలకొండ అన్నారు. శుక్రవారం మండలంలోని రింగారిట్ గ్రామం లోని అటవీసమీప ప్రాంతంలోని వ్యవసాయ చేనులో రైతులకు పులి ఎదురైతే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పులులకు ఎలాంటి హాని తలపెట్టకూడదని విద్యుత్‌తీగలను అమర్చడం, విషప్రయోగం చేయకూడద న్నారు. పులి దాడిచేస్తే తక్షణ సహాయంకింద రూ.5వేలు అందజేస్తామన్నారు. మిగితా సొమ్మును పదిరోజుల్లో చెల్లిస్తామన్నారు. పులుల సంరక్షణ అందరి బాధ్యత అని పులలకు ఇబ్బందులు కలిగించకూడదని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ చేనులలో అక్రమంగా కరెంటు తీగలు అమర్చి ఉంచారా అని పరిశీలించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో అత్తారుద్దీన్, ఎఫ్‌బీవోలు మహేష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



పట్టుబడ్డ కలప దుంగలతో అటవీ అధికారులు

ఆసిఫాబాద్, జనవరి 19: ఆసిఫాబాద్ అటవీశాఖ రేంజ్ చిర్రకుంట సెక్షన్ పరిధిలో శుక్రవారం ఉదయం కారులో అక్రమంగా తరలిస్తున్న కలప దుంగలను పట్టుకున్నట్లు ఎఫ్ఆర్వో అప్పలకొండ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని భవానీనగర్ గ్రామం నుంచి టాటా ఇండికా కారులో అక్రమంగా 12టేకు దుంగలను తరలిస్తుం డగా పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ కలప దుంగల విలువ రూ.50వేలు ఉంటుందన్నారు. దాడుల్లో ఎఫ్ఎస్‌వో సాయిచరణ్, ఎఫ్‌బీవోలు శ్రీనివాస్, రాజేష్, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక మేళాకు ఎంపిక

ఏసీసీ, జనవరి 19 : రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక మేళాకు జిల్లా నుంచి పది మందిని ఎంపిక చేసినట్లు డీఈవో యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 116 ప్రాజెక్టులను ఆన్‌లైన్ విజ్ఞాన మేళాలో న్యాయనిర్ణేతలు పరిశీలించి 5 ఉప విభాగాల్లో జూనియర్, సీనియర్ విద్యార్థుల నుంచి ఒక్కొక్కరు చొప్పున పది మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు డీఈవో తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యం

● జమాతే ఇస్లామిహింద్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలిద్ ముబషీర్ ఉజ్ జఫర్



మాట్లాడుతున్న ఖాలిద్ ముబషీర్ ఉజ్ జఫర్

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 19: జమాతే ఇస్లామి హింద్ సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఖాలిద్ ముబషీర్ ఉజ్‌జఫర్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర సంక్షేమ కార్యక్రమాలతో పాటు యువత కోసం అనేక కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందన్నారు. మద్యం, జూదం తదితర వ్యసనాలకు ప్రజలు గురి కాకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ పని చేస్తుందన్నారు. స్థానికంగా ఎస్పీఎం మిల్లుతోపాటు ఇతర కంపెనీలను తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమావేశంలో జమాతే ఇస్లామి హింద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ

పెంచికలపేట, జనవరి 19: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా వినేష్, ఉపాధ్యక్షురాలిగా అరుణ, కోశాధికారిగా కృష్ణకుమార్, కార్యదర్శులుగా షబ్బం, కన్వీనర్‌లుగా దివ్యజ్యోతి, సతీష్, ప్రశాంత్, ప్రియాంక, రేవతి, లచ్చయ్య తదితరులు ఎన్నికయ్యారు.

నేడే బల్దియా బల పరీక్ష

● చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ గత నెలలో నోటీసు
● బల నిరూపణపై సర్వత్రా ఉత్కంఠ
● ఇప్పటికే క్యాంపుల్లో కౌన్సిలర్లు
● పదవిని కాపాడుకునేందుకు చైర్మన్ విశ్వప్రయత్నాలు



కాగజ్‌నగర్, డిసెంబరు 19: కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించగా నేడు బల నిరూపణ జరుగనుంది. గతనెలలో అవిశ్వాసం ప్రకటిస్తూ కౌన్సిలర్లు డీఆర్వోకు నోటీసులు అందించగా, జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే డిసెంబరు 20న చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై బల నిరూపణ పాలక వర్గ సభ్యులతో చేపట్టాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీచేశారు. శనివారం బల నిరూపణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు 22మంది బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఉండగా, ముగ్గురు స్వతంత్రులు, ఐదుగురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఉన్నారు. నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో మెజార్టీ కౌన్సిలర్లు బీఆర్‌ఎస్‌కు చెందిన వారంతా కలిసి మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్‌చైర్మన్ రాచకొండ గిరిష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల శాసన సభ ఎన్నికలు జరుగటం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బాటలు పడ్డాయి. సొంత బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లే సంతకాలు పెట్టి అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిన పరిస్థితి రావటం అందరినీ విస్మయానికి గురి చేసింది.

ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ సోషల్ మీడియాలో సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనప్పపై పలు ఆరోపణలు చేయటంతో ఈ బల నిరూపణ మరింత వేడెక్కినట్లయింది. ఇంత జరుగుతున్నా కూడా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోనప్ప మధ్య వర్గపోరు ఊపందుకుంది. బలనిరూపణకు దరఖాస్తు చేసిన వారికి మున్సిపల్‌వార్డు కౌన్సిల్‌లో 2/3మెజార్టీ నిరూపించుకోవాల్సి ఉంటుంది. అంటే 20మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తాల్సి ఉంటుంది.

రెండు వర్గాల్లోను టెన్షన్..

మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిన సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేయటంతో అంతా ఉత్కంఠ నెలకొంది. 24 మంది కౌన్సిలర్లు శిబిరానికి పోయారు. ఇందులోని కొంతమంది కౌన్సిలర్లకు మున్సిపల్ చైర్మన్ భారీగా డబ్బులు అందజేసినట్టు ప్రచారం జరుగుతోంది. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు కూడా ఈ ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. అంటే 31మంది పాలకవర్గ సభ్యుల్లో 2/3వ వంతు మెజార్టీ కౌన్సిలర్లు చేతులు ఎత్తితే అవిశ్వాసం నెగ్గినట్టు అవుతుంది. లేనిపక్షంలో అవిశ్వాసం వీగి పోనుంది.

ఈ నిరూపణకు 20మంది కౌన్సిలర్లు రాని పక్షంలో బలనిరూపణ వీగి పోనుంది. బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ వర్గం కలిసి బల నిరూపణ కోసం ప్రయత్నాలను చేసి పాలకవర్గ కౌన్సిలర్లను శిబిరానికి తరలించారు. తన సీటును కాపాడుకునేందు మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ కూడా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తనుకు అనుకూలంగా ఉన్న వారికి డబ్బులను అందజేసినట్టు ప్రచారం జరుగుతోంది.

ఉదయం 11.30గంటల నుంచి..

అంజయ్య, మున్సిపల్ కమిషనర్

కాగజ్‌నగర్ మున్సిపల్ సమావేశం హాలులో శనివారం ఉదయం 11.30గంటలకు అవిశ్వాస తీర్మానం పెట్టనున్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో సురేష్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. 30 మంది కౌన్సిలర్లు ఉండగా, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబుతో కలుపుకుంటే 31మంది హాజరు కావచ్చు. 2/3 మెజార్టీ నిరూపిస్తే అవిశ్వాసం నెగ్గినట్టు అవుతుంది.

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

● వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు

ఆసిఫాబాద్, జనవరి 19: ఫొటోఓటరు జాబితా కార్యక్రమంలో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫొటో ఓటరు జాబితా కార్యక్రమం-2024 స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా తుదిజాబితా రూపొందించే విధంగా ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫొటోఓటరు జాబితా కార్యక్రమం అధికారుల సమన్వయంతో చేపడుతున్నామని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణ, తొలగింపు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తామన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించేందుకు సిబ్బంది వివరాలు సేకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు దీపక్‌తివారి, దాసరి వేణు, ఆర్డీవోలు సురేష్, కె సురేష్, తహసీల్దార్‌లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

వారంపాటు జాతీయ బాలికల దినోత్సవాలు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 19: జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 19నుంచి 24వరకు జరిగే జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు జిల్లా సమన్వయకర్త శారద తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినులకు బేటీ బచావో బేటీ పడావో, జాతీయ బాలికల దినోత్సవ ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రాణి, సాగర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా సమన్వయకర్త శారద

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

● ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి వరుణ్‌రెడ్డి

ఆసిఫాబాద్, జనవరి 19: విరామం లేకుండా 24గంటలు వినియోగదారులకు నాణ్యమైనవిద్యుత్‌ను సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రాజెక్టు అండ్‌ఆపరేషన్ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డితో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ విద్యుత్‌శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సబ్‌స్టేషన్లు, ఫీడర్‌చానళ్లను డీఈ, ఏఈలు తరుచూ పర్యవేక్షించాలన్నారు. సబ్‌స్టేషన్‌లోగల లాగ్ పుస్తకాలలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. విద్యుత్‌లైన్లలో నష్టాలు కలగకుండా, విద్యుత్ ప్రమాదాలు జగరకుండా, విద్యుత్‌చౌర్యాన్ని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. వ్యవసాయం, గృహవినియోగదారులకు విద్యుత్‌సరఫరాలో ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వందశాతం బిల్లులను వసూలు చేయాలని, ఇందుకోసం అవసరమైన తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించినవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ వాసుదేవ్, డీఈలు, ఏడీఈలు, ఏఈలు ఇతర విద్యుత్ శాఖాధికారులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

చింతలమానేపల్లి, జనవరి 19: మండలానికి చెందిన బ్రాంచి పోస్టుమాస్టర్ 20రోజుల క్రితం సిర్పూర్(టి)లో ఫోను పోగొట్టుకోగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి శుక్రవారం ఎస్సై సురేష్ ఫోన్‌ను అందజేశారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి: ఎస్పీ సురేష్‌కుమార్



భరోసా సెంటర్ భవనం ఎదుట ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, జనవరి 19: జిల్లాలో ఇటీవల ఏఎస్సైలుగా, హెడ్‌కానిస్టేబుళ్లగా పదోన్నతిపొందిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఇస్తామని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాపోలీసు కార్యాలయంలో జిల్లా పరిధిలో ఇటీవల ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన రమేష్, అనీల్‌కుమార్, చంద్రశేఖర్, సాయిబాబా, వేణుగోపాల్, హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ముక్తర్ బేగ్, గణేష్‌కుమార్, పోచయ్య, దత్త, మహమ్మద్‌కు కౌన్సెలింగ్ నిర్వహించి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. జిల్లా పరిధిలో కౌన్సెలింగ్ ద్వారా వారు కోరుకున్న చోట పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీతి, నిజాయితీతో పనిచేసి డిపార్టుమెంట్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. తోటివారికి ఆదర్శంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విధులునిర్వహించి ప్రజలతో మంచిసంబంధాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతిరోజు యోగా, ధ్యానం చేసి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు, డీపీవో ఏవో శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచిఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ పెద్దన్న, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

'భరోసా' సెంటర్ భవనాన్ని పరిశీలించిన ఎస్పీ

ఆపదలో ఉన్న మహిళలు, పిల్లల కోసం సహాయకేంద్రమైన భరోసా సెంటర్‌ను ఆసిఫాబాద్‌లోని సందీప్‌నగర్‌లో త్వరలో ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం ఎస్పీ సురేష్ కుమార్ భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు, స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఉన్నారు.

షీటీం పనితీరు మెరుగుపడుతోంది

మహిళల భద్రత కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన షీటీం తీరును మెరుగుపడుతోందని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో షీటీం సభ్యులతో ఎస్పీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులను వేధించే వారిని, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించే పోకిరీలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈవ్‌టీజర్లకు వారి తల్లిదండ్రులను సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. మళ్లీ పట్టుబడితే కేసును నమోదు చేయడం షీటీం ముఖ్య బాధ్యత అని గుర్తుచేశారు. జిల్లాలో మరిన్ని షీటీం అవగాహన కార్యక్రమాలు చేపట్టి కేసులు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, కాగజ్‌నగర్ షీటీం ఇన్‌చార్జి శ్రీనివాస్, డివిజన్ షీటీం ఇన్‌చార్జి సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు

వన్యప్రాణుల కోసం వేటగాళ్లు పంట పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు అమర్చితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. ఇటీవల సిర్పూర్(టి) మండల పరిధిలోని చప్రి గ్రామ సమీపంలో కొందరు వ్యక్తులు అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్‌వైరు తగిలి ఒకరు చనిపోయారన్నారు. అతని మరణానికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేవామన్నారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

వాంకిడి, జనవరి 19: పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సడక్‌గూడ, చౌపన్‌గూడ గ్రామాల్లో శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సికిల్‌సెల్స్, టీబీ, బీపీ, కుష్టు, డెంగీకి సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, హెచ్‌ఈవో రవిదాస్, హెచ్‌ఏ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ తరగతులు ప్రారంభం

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 19: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని రెగ్యులర్ డిగ్రీ విద్యార్థులకు తరగతులు ప్రారం భం అయ్యాయని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ విద్యార్థులకు మే 16వరకు తరగతులు నిర్వహించి, జూన్‌ఒకటి నుంచి సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ అన్నారు.



అర్హులైన వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాలి

కాసిపేట, జనవరి 19: కళ్యాణిఖని మెగా ఓసీపీలో ముంపునకు గురవుతున్న దుబ్బగూడెంలోని అర్హులైన వారందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేయాలని కోరుతూ బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణకు కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు రత్నం ప్రదీప్ వినతిపత్రం అందించారు. 2021లో ముంపునకు గురైన దుబ్బగూడెం వాసులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదన్నారు. 2021డిసెంబరు నాటికి18 ఏండ్లు నిండినవారికి మాత్రమే ఆర్‌అండ్‌ఆర్‌ప్యాకేజీలో అవకాశం కల్పించారని, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేసినందుకు 2023-24లో 18ఏండ్లు నిండిన వారందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేయాలని కోరారు.

22నుంచి ఉద్యోగులకు పరీక్షలు

శ్రీరాంపూర్, జనవరి 19: శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ కేటగిరీలలో ఖాళీలను భర్తీచేసేందుకు ఈనెల22,24,28,30తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు డీజీఎం (పర్సనల్) పి అరవిందరావు ఒకప్రకటనలో తెలిపారు. టిండాల్, టిండాల్ సూపర్‌వైజర్, బీట్ షార్పెనర్, కార్పెంటర్ డిసిగ్నేషన్లలో అంతర్గత ఖాళీల భర్తీకి అర్హతకలిగిన ఉద్యోగులకు ఈనెల22న ఏరియావర్క్‌షాప్‌లో ప్రాక్టికల్ పరీక్షలుంటాయన్నారు. మున్షీ, హెడ్‌చైన్‌మెన్, అసిస్టెంట్‌చైన్‌మెన్, డంప్‌మెన్/ట్రిప్‌మెన్‌లకు రాతపరీక్షలు ఈనెల24న శ్రీరాంపూర్ ఎంవీటీసీలో, సర్వే మజ్దూర్ రాతపరీక్ష ఈనెల28న సింగరేణి ఉన్నతపాఠశాలలో, జనరల్‌మజ్దూర్(హెచ్‌ఈఎం) మౌఖిక పరీక్ష, ఈపీ గ్రీజర్‌హెల్పర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల30న శ్రీరాంపూర్ ఓసీపీలో ఉంటాయమన్నారు. ఆయాపరీక్షలు ఉదయం10గంటల నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే అర్హత కలిగిన ఉద్యోగులకు హాల్ టికెట్లు జారీ చేశామని, నిర్దేశిత సమయానికి హాజరు కావాలని అభ్యర్థులను కోరారు.

కార్పొరేట్ చర్చల కమిటీ ప్రతినిధిగా సత్యనారాయణ



సత్యనారాయణ

మందమర్రిటౌన్, జనవరి 19: సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం కార్పొరేట్ చర్చల ప్రతినిధిగా మందమర్రికి చెందిన ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ నియమితులయ్యారు. శుక్రవారం గోదావరిఖనిలో జరిగిన యూనియన్ సమావేశంలో సత్యనారాయణను నియమించారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి



సీఎండీ బలరాంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

శ్రీరాంపూర్, జనవరి 19: తమ వేతనాలు పెంచాలని కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఒక్కొక్కరు వ్యక్తిగతంగా వినతిపత్రం అందించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 73షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతన జీవోలను 2021జూన్‌లో విడుదల చేసిన గత ప్రభుత్వం గెజిట్‌చేసి అమలు చేయలేదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(ఎస్‌సీకెఎస్-సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధుపేర్కొన్నారు. దీనివల్ల కాంట్రాక్టు కార్మికులు పెద్దఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవోలను గెజిట్‌చేసి వేతనాలు పెంచాలని కోరారు. అనంతరం సింగరేణి భవన్‌లో సీఎండీ ఎన్ బలరాంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన కాంట్రాక్టు కార్మికులు

మందమర్రి టౌన్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం సీఎండీ బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణిభవన్‌లో కలిశారు. సమస్యలను ఆయనకు విన్నవించారు. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నా కనీసవేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. తమశ్రమతో కాంట్రాక్టర్లు లాభపడుతున్నారు కానీ తాముమాత్రం ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు.లాభాల వాటా, బోనస్‌లేవని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సీఎండీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికసంఘం నాయకులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలి



గనిని పరిశీలిస్తున్న డైరెక్టర్

శ్రీరాంపూర్, జనవరి 19: నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) జి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్ ఉపరితల గనిని సందర్శించారు. గౌరవ్, జీవీఆర్ కాంట్రాక్టు కంపెనీల పనిప్రదేశాలను తనిఖీచేశారు. ఓసీపీలో ఓవర్ బర్డెన్ (ఓబీ)ని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఈ ఆర్థికసంవత్సరంలో 35లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తి చేయాలని ఆదేశిం చారు. రక్షణ సూత్రాలను తప్పక పాటించాలని సూచించారు. అనంతరం ఓసీపీకి 162హెక్టార్ల అటవీభూమి బదలాయింపుపై చర్చించారు. కార్యక్రమంలో ఉపరితలగని ప్రాజెక్ట్‌అధికారి వి పురుషోత్తమరెడ్డి, మేనేజర్ సుధీర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీరాంపూర్, జనవరి 19: ఏఐటీయూసీ ముద్రించిన డైరీ-2024ను మంచిర్యాల జిల్లా అదనపుకలెక్టర్ మోతీలాల్‌నాయక్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల దాసు, కార్యదర్శి ఖలిందర్ అలీఖాన్, నాయకుడు గునిగంటి నర్సింగరావు పాల్గొన్నారు. అలాగే సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఎస్‌టిడబ్ల్యూఈఏ) ముద్రించిన క్యాలెండర్‌ను శ్రీరాంపూర్ ఏరియా ప్రధానకార్యదర్శి బానోత్ రాజునాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్కే7 గ్రూప్‌ఏజెంట్ మాలోత్ రాముడు, మేనేజర్ సాయిప్రసాద్, సంక్షేమాధికారి శంతన్, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

● రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి



కుమ్ర ఈశ్వరిబాయిని సన్మానిస్తున్న మహిళలు

తిర్యాణి, జనవరి 19: సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోలాం ఆదిమ గిరిజనులు అందరిపై ఉందని రాష్ట్ర మహిళాకమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అన్నారు. శుక్రవారం మండలంలోని దంతన్‌పల్లిలో కోలాం ఆదిమ గిరిజనుల ఆరాధ్యదైవం దంతన్‌పల్లి భీమయ్యక్‌స్వామి జాతరలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయకమిటీ సభ్యులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భీమయ్యక్‌స్వామి జాతర అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఆలయ అభివృద్ధికి, సౌకర్యాల కల్పన నిమిత్తం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ అల్లం నరేందర్, డీడీ రమాదేవి, జీసీడీవో శకుంతల, ఎస్సై రమేష్, ఆలయకమిటీ చైర్మన్ లక్ష్మణ్, సభ్యులు కట్టి, ముత్త పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

ఆసిఫాబాద్, జనవరి 19: ఓటరు జాబితా రూపకల్పలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపు కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు చేపడుతున్నట్లు కలెక్టర్ హేమంత్ బోర్కడే తెలిపారు. 01.01.2024నాటికి 18సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదుచేసుకోవాలన్నారు. అలాగే చిరునామా, తదితరాల కోసం బూత్‌లెవల్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కౌటాల: భారతఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల20, 21తేదీల్లో మండలంలో ప్రత్యేక ఓటరు నమోదు క్యార్రమం చేపట్టనున్నట్లు తహసీల్దార్ శ్రీపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2024నాటికి 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే చిరునామా, తదితరాల కోసం బూత్‌లెవల్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.